రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం

మూడుచింతలపల్లిలో రైతు సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, శ్రేణులు.

శామీర్‌పేట, ఏప్రిల్ 29: రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వానికి లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతారని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం అనంతారం గ్రామంలో సోమవారం పర్యటించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్ ప్రభుత్వం అందకపోగా కరెంటు సమస్యతో బోరు మోటర్లు కాలిపోయి రైతులు పంట నష్టపోవడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబతామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలరాజ్, నవీన్, రమేశ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేయాలి

కీసరలోని హోలీమేరి కళాశాలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక

కీసర, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముగిసిన అనంతరం అసెంబ్లీ సెగ్మెంట్లలలో ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక అధికారులకుసూచించారు. కీసరలోని హోలిమేరీ ఇంజినీరింగ్ కళాశాలో సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిలతో కలిసి మల్కాజ్‌గిరి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లలోని ఈవీఎంలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్,అధికారులు పాల్గొన్నారు.

1వ డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులతో మేయర్ వెంకటేర్డ్డి, నిర్మల తదితరులు

పీర్జాదిగూడ, ఏప్రిల్ 29: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో 1వ డివిజన్ మహిళా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 1వ డివిజన్ నూతన మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షురాలిగా ఈ. పల్లవి. ఉపాధ్యక్షురాలుగా వై. శిరీష, మల్లిక, ప్రధానకార్యదర్శిగా వై.సరాస్వతి, సహాయ కార్యదర్శులుగా బి. నర్సమ్మ, లత, కోశాధికారిగా పారిజాత, సలహాదారులుగా పుష్ప, వాణిశ్రీ, వీణలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులకు మేయర్ వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ ఎం. శైలజ

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 29: వాజ్‌పెయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.బి రాజు, జాతీయ సేవా విభాగం అధికారులు డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్. జగన్, డాక్టర్. బ్రిజేష్, డాక్టర్ చంద్రయ్య, డాక్టర్ రచన, డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్ అహల్య, డాక్టర్. వెంకటేశ్వర్లు, డా. వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అనురాగ్'లో ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ

ఘట్‌కేసర్,ఏప్రిల్29: ఘట్‌కేసర్ మండలం వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీలో ఆంగ్ల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణను సోమవారం ప్రారంభించారు. యూనివర్సిటీలోని ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆంగ్లభాషా నైపుణ్యాల మెరుగుపర్చడానికి ఉద్దేశించి రెండు రోజుల పాటు ఈ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు.లయన్ నాగరాజు మల్యాల ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో సీఈఓ నీలిమ,డీన్ ముత్తారెడ్డి,డాక్టర్ విజయకుమార్,డాక్టస్ శ్రీనివాస్‌రావు,కార్యక్రమ కన్వినర్ అనంత లక్ష్మి పాల్గొన్నారు.

టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్

క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు.

శామీర్‌పేట, ఏప్రిల్ 29: క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.చేతన అన్నారు. శామీర్‌పేటలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ జగద్గిరిగుట్ట క్యాంపస్‌లో సోమవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ నిర్వహించారు.కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ హెచ్‌ఆర్ మేనేజర్, కల్కీ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్, మెడిప్లెస్ సీనియర్ హెచ్‌ఆర్ మహ్మద్ తాజుద్దీన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీకి ఎర్రం శ్రీనివాస్ రాజీనామా

రామంతాపూర్, ఏప్రిల్ 29 : ఉప్పల్ సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రం శ్రీనివాస్ సోమవారం పార్టీకి రాజీ నామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి తనకు ఎంతో మంది సహకరించారన్నారు. వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బోడుప్పల్: 11వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్ శ్రీవిద్యచక్రపాణిగౌడ్, నాయకులు కృష్ణ, జగదీశ్వర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్ తదితరులు

దమ్మాయిగూడ బీఆర్ఎస్ నాయకులు సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

రామంతాపూర్ డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీజేపీ,కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి

- హామీలు మరిచారు..అబద్ధాలు చెబుతారు..
- బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని వివరించాలి
- రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం
- ప్రచారంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి
- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు

హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డినగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ చారి.



ఈస్ట్ కాకతీయనగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

చర్లపల్లి డివిజన్ శివసాయినగర్‌లో కూరగాయలు అమ్మే మహిళలకు కరపత్రం అందించి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మహేశ్‌గౌడ్ తదితరులు

పోచారంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో నాయకులు,కార్యకర్తలు

ఏఎస్‌రావునగర్ డివిజన్ జైజవాన్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి తదితరులు



కాప్రాడి విజన్ ఎల్లారెడ్డిగూడలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పార్టీ శ్రేణులు

మేడ్చల్ కలెక్టరేట్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మోజార్టీతో గెలిపించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేసిన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్న ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లబ్ధిపొందిన లబ్ధిదారుల ఓటు కారు గుర్తుకు వేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు రమేష్ గౌడ్, నాను నాయక్, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

కాప్రా: బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రాడివిజన్ ఎల్లారెడ్డిగూడలో బీఆర్ఎస్ యువనాయకుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ మైనార్టీ నాయకుడు బద్రుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, గిల్బర్ట్, బైరి భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతుగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు.

ఘట్‌కేసర్:బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం కోసం పోచారం మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ పరిధిలోని ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు.

కీసర: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం కోసం కీసరం మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.

పీర్జాదిగూడ: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలపు కోసం కార్పొరేషన్ పరిధి 4,14వ డివిజన్లో పార్టీ అధ్యక్షుడు రవీందర్, నాయకులతో కలిసి మేయర్ వెంకట్‌రెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

మల్కాజిగిరి: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి డివిజన్ బాలసరస్వతినగర్ కాలనీలలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీనివాస్ గౌడ్,రాములు,నర్సింగ్ పాల్గొన్నారు.

రామంతాపూర్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ హబ్సిగూడ డివిజన్లలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బీవీచారి, నాయకుడు ప్రభాకర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా రామంతాపూర్ డివిజన్‌లోని నగర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఇంటింటా ప్రచారం చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు సోమిరెడ్డి,అక్బర్ ,ముస్తాక్, సంధ్యారాణి,మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,నర్సింగ్‌రావు, కర్, పవన్‌కుమార్,డాన్ శీను,శంకర్,శ్రీనివాస్,ధనంజయ్‌గౌడ్,సాగర్,రవి,శ్రీను, ఆనంద్‌యాదవ్,టోని, ఆపిల్,శ్రీనివాస్,రామచంద్రాచారి, గోపిచారి పాల్గొన్నారు.

మల్లాపూర్: బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి బ్రహ్మపురి, నాగలక్ష్మీనగర్ కాలనీల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం కూరగాయల మార్కెట్ వద్ద కారు గుర్తుకు ఓటు వేసి రాగిడిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని భక్షిగూడ కాలనీలో కార్పొరేటర్ జె. ప్రభుదాస్ ఓటర్లను కలిసి రాగిడిని గెలిపించాలని కోరారు.

నేరేడ్‌మెట్:వినాయకనగర్ డివిజన్ ఈస్ట్‌కాకతీయనగర్ లో నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జీ బద్దం పరశురాంరెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

మల్లాపూర్ డివిజన్‌లో కూరగాయల మార్కెట్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

నాచారంలో బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

పీర్జాదిగూడలో ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పార్టీలు సహకరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ మీటింగ్ హాల్లో పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు దృవ్ భోళా, మనోజ్ అలోస్ లక్రా, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి గౌతమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంపీ అభ్యర్థులకు ఎన్నికల విధి విధానాలు వివరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు.అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకొని సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. సువిధ యాప్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓహరిప్రియ, అభ్యర్థులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా

గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు లభ్యం

జవహర్‌నగర్, ఏప్రిల్ 29: గుర్తుతెలియని వ్యక్తుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... బాలాజీనగర్ వికలాంగుల కాలనీకి వెళ్లే దారిలో చొక్కా లేకుండా దాదాపు 35-40ఏండ్ల మధ్య వయస్సు ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెంది కనిపించాడు. మృతుడి కుడి చేతిపై ఎన్ఎస్‌కేపీ అని టాటూ ఉందని తెలిపారు. మరో ఘటనలో కేసీఆర్ కూరగాయల మార్కెట్ సమీపంలో 45-50ఏండ్ల మధ్య వయస్సు గల ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ దవాఖానకు తరలించారు. ఎవరైనా తెలిసిన వారు ఉంటే జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, ఏప్రిల్ 29: కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని సోమవారం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

సీఎంఆర్‌సీఈటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

అధ్యాపకుడు రవీందర్.

శామీర్‌పేట, ఏప్రిల్ 29: కండ్లకోయలోని సీఎంఆర్ సీఈటీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న పాకాల రవీందర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. రవీందర్ సీఎంఆర్‌సీఈటీలో కొన్ని సంత్సరాలుగా అధ్యాపకుడిగా పని చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఈసీఈ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్న ప్రొపెససర్ డి.రామకృష్ణ పర్యవేక్షణలో డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎలక్రోమ్యాగ్నటిక్ బ్యాండ్ జీఏపీ స్ట్రక్చర్ అల్ట్రా వైడ్ బ్యాండ్‌పై పరిశోధన చేశారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించారు. దీంతో కళాశాల యాజమాన్యం సీఎంఆర్‌జీఐ కార్యదర్శి ఆండ్ కరస్పాండెంట్ సీహెచ్.గోపాల్‌రెడ్డి, సీఎంఆర్‌జీఐ సీఈవో అభినవ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఏ.నారాయణ,హెచ్‌వోడ్స్, డీన్స్, అధ్యాపకులు,విద్యార్థులు,స్నేహితులు అభినందించారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C - 1

(for candidate to publish in Newspaper, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **LAXMA REDDY RAGIDI H.No. 1-5-9/1, STREET No. 8, GREEN HILLS COLONY, HABSIGUDA, UPPAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT, TELANGANA, PIN CODE-500007**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of the Constituency : **07-MALKAJGIRI PARLIAMENTARY CONSTITUENCY**

I, **LAXMA REDDY RAGIDI,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Hon'ble XVII ACMM, Nampally Hydera-bad	Not yet Numbered	Pending	U/s. 324, 323, 504, 427, 506 of IPC Allegations of causing hurt, Provocation, Causing damage and loss, criminal intimidation etc.,

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & date(s) of order (s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
Not Applicable			